# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు పత్రిక

సంపుటి : 01 సంచిక : 34 బుధవారం 22- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-


# 40 మంది స్టార్ క్యాంపెయినర్స్

హైదరాబాద్, అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్స్ నియమించింది బీఆర్ఎస్ పార్టీ. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు సహా.. 40 మంది సీనియర్ నేతల పేర్లను విడుదల చేసింది. నవంబర్ 11న జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్‌ను అధికారిక అభ్యర్థిగా ప్రకటించిన బీఆర్ఎస్, క్యాంపెయిన్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకుంది.

ఈ జాబితాలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, పి. సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

ఈ నాయకులు రోడ్ షోలు, పబ్లిక్ మీటింగులు, డోర్-టు-డోర్ క్యాంపెయిన్‌ల ద్వారా ఓటర్లను చేరుకుని, పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తారు. కేసీఆర్.. పార్టీ అభ్యర్థికి బీ-ఫారమ్ ఇంకా రూ.40 లక్షల చెక్‌ను అందజేసిన సందర్భంగా, ఈ





క్యాంపెయినర్ల జాబితా విడుదల చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వంపై రిఫరెండమ్‌లా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 'కాంగ్రెస్‌లోని 420 హామీలు ఓటర్లను మోసం చేశాయి. బీఆర్ఎస్ పాలనలో రైతులు, కార్మికులు, మహిళలు అందరూ ప్రయోజనాలు పొందారు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ క్యాంపెయిన్ ద్వారా బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను కూడా ఉపయోగించుకుని, జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటుచేసి, క్యాంపెయిన్ వ్యూహాలను రూపొందిస్తోంది. ఈ ఎన్నికలు బీఆర్ఎస్ పునరుద్ధరణకు కీలకమైనవిగా మారతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## రాజయ్య పై కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్



హనుమకొండ, అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తాటికొండ రాజయ్యకు సిగ్గు, శరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాజయ్యను కేసీఆర్ ఎందుకు బర్తరఫ్ చేశారో ఇప్పటి వరకూ తెలియదన్నారు. రాజయ్య ఎవరికి ఫోన్ చేయబోయి ఎవరికి చేస్తే... మంత్రి పదవి ఊడిందో తెలియదా అని కామెంట్స్ చేశారు. రాజయ్యను తొలగిస్తే ఆయన తరఫున తాము మాట్లాడామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో వ్యవస్థలో గౌరవం లేకుండా, అభద్రత భావాన్ని కలిగించేలా చేశారని మండిపడ్డారు. ప్రమోద్ అనే కానిస్టేబుల్ మృతిని రాజకీయం చేయడం సిగ్గు చేటంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్ కూడా రాదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వ్యాఖ్యలు 2లో

## ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన డీజీపీ



నిజామాబాద్: అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : రౌడీ షీటర్ రియాజ్ చేతులో మృతి చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని డీజీపీ శివధర్ రెడ్డి, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయి చైతన్య పరామర్శించారు. కానిస్టేబుల్ ప్రమోద్ భార్యకు ఆర్థిక సహాయం చెక్కుతో పాటు 300 గజాల ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమె ంట్స్‌ను డీజీపీ అందజేశారు. ఈ సంద ర్భం గా కానిస్టేబుల్ ప్రమోద్ భార్య మాట్లాడుతూ.. డీజీపీ సార్ తమ కుటుంబానికి భరోసా ఇచ్చారన్నారు. ఏ సమయంలో ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామన్నా తెలంగాణ ప్రభుత్వంకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా భర్త లేని లోటు తీర్చలేరు కానీ, మా కుటుంబానికి జరిగినట్లు మరో కుటుంబానికి జరుగకుండా టాస్క్‌కు వెళ్ళేటప్పుడు పోలీసులకు వెపన్స్ కల్పించాలని ప్రమోద్ భార్య కోరారు. అనంతరం, డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రియాజ్‌ను పట్టు కోవడంలో పోలీసులకు సహకరించి గాయపడ్డ ఆసీఫ్‌కు రూ. 50 వేల రివార్డు అందించామన్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుం బం లో ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్‌పై విచారణకు ఆదేశించామని, డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేయి స్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారందరూ జన జీవన స్రవంతి లోకి రావాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలు పుని చ్చారు.

# ఆ ధైర్యం మీకు లేదా..

హైదరాబాద్, అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చటం సిగ్గు చేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఇబ్రహీంనగర్‌లోని బస్తీ దవాఖానను సందర్శించిన కేటీఆర్.. పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. ఏ పార్టీలో ఉన్నామో దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అంటూ నిలదీశారు. పార్టీ మారినోళ్ళకు సిగ్గు లేదని.. ఏ పార్టీలో ఉన్నామో చెప్పే ధైర్యం లేదంటూ మండిపడ్డారు. పార్టీ మారలేదని స్పీకర్ దగ్గర అబద్దాలు చెప్తున్నారన్నారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరప్షన్ కమిటీ అంటూ మాజీ మంత్రి దుయ్యబట్టారు. విజయోత్సవాలు ఎందుకు చేయోలో కాంగ్రెస్ ప్రభుత్వం



చెప్పాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెక్కలేదని విమర్శించారు. రాజకీయాలు కాదని.. ప్రజల ప్రాణాలను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని హితవుపలికారు. మున్సిపల్ మంత్రి లేక.. పట్టించుకునే వారు లేక హైదరాబాద్ అనాధగా మారిందన్నారు. హైదరాబాద్ సిటీ చెత్త చెదారంతో నిండిపోయిందని విమర్శించారు. బస్తీ దావాఖాన సిబ్బందికి జీతాలు ఇవ్వాలని... ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందంటూ మండిపడ్డారు. నిర్మాణ పనులు పూర్తి చేయకుంటే.. టిమ్స్ ఆసుపత్రుల ముందు వెయ్యి మందితో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి గుర్తు చేయటం కోసమే బస్తీ దవాఖానాల్లో ఆకస్మిక తనిఖీలను చేపట్టామని తెలిపారు. బస్తీ దవాఖానాల్లో కనీసం మందులు కూడా అందుబాటులో లేవన్నారు. కేసీఆర్ ముందు చూపుతో కరోనా సమయంలో కూడా ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడలేదని గుర్తుచేశారు. పట్టణంలో ఉండే పేదల కోసమే కేసీఆర్ 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య పరీక్షలు ఉచితంగా చేసే టీ డయాగ్నస్టిక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# సురేఖ వివాదం ముగిసింది:

ఇంటర్నెట్ డెస్క్, అక్టోబర్ 21క్రైమ్ కౌంటర్ న్యూస్ : తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్య



మంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్క రిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారుల మంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్: ప్రధాని మోదీ




న్యూఢిల్లీ, అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : భారతదేశం.. ఆపరేషన్ సిందూర్ ద్వారా ధర్మాన్ని పాటించడమే కాకుండా ప్రతీకారం సైతం తీర్చుకుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. శక్తి, ఉత్సాహం నిండిన ఈ పండగ వేళ.. దేశ పౌరులందరికి ఆయన దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ పౌరులను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. ఆయోధ్యలో రామాలయం నిర్మించిన తర్వాత జరుగుతున్న రెండో దీపావళి వేడుకలు ఇవి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ధర్మాన్ని నిలబెట్టాలని శ్రీరాముడు మనకు బోధించారని.. అలాగే అన్యాయాన్ని ఎదరించడానికి ధైర్యాన్ని సైతం ఇచ్చారని చెప్పారు. అందుకు ఈ ఏడాది మేలో జరిగిన ఆపరేషన్ సిందూరు ద్వారా ఇది నిరూపితమైందని ప్రధాని మోదీ వివరించారు.

2లో

# కారు బీభత్సం.. రెండేళ్ల చిన్నారి మృతి

హైదరాబాద్, అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్ : నగరంలోని నార్సింగీలో ఓ కారు బీభత్సం సృష్టించింది. అల్కాపూరీ కాలనీలో ద్విచక్రవాహనాన్ని కారు బలంగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ప్రయాణిస్తున్న తండ్రీకొడుకులు గాలిలో ఎగిరి కిందపడ్డారు. ఈ క్రమంలో చిన్నారిపై నుంచి కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తండ్రీకొడుకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని హుటాహుటిన తీవ్రంగా గాయపడిన తండ్రి, కొడుకులను ఆస్పత్రికి తరలించారు. అయితే మార్గమధ్యలోనే చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. తండ్రి ఒడిలోనే కన్న కొడుకు కుషన్ జోయల్ ప్రాణాలు విడవడంతో ఆ తండ్రి కన్నీరుమున్నీరుగా విలపించాడు.నార్సింగీకి చెందిన నవీన్ కుమార్ తన

2లో

# రాజయ్యకు సిగ్గు, శరం లేదు: కాంగ్రెస్ ఎమ్మెల్యే ఫైర్

చేశారు. కాగా... కాంగ్రెస్‌లో వర్గపోరుపై స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వరంగల్ కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలకు కారణం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరే అంటూ ఆరోపణలు గుప్పించారు. కొండా సురేఖ మంత్రి పదవి లాక్కోవాలని కడియం కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీసీ మంత్రిని కావాలనే మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. వేం నరేందర్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కడియం శ్రీహరి కలిసి కొండా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ రాజయ్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి.

# అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న భారత్: ప్రధాని మోదీ

అదీకాక ఈ దీపావళి వేళ దేశంలోని మారుమూల జిల్లాల్లో సైతం దీపాలు వెలిగించి పండగ చేసుకున్నారని పేర్కొన్నారు. దేశంలో నక్సలిజం, మావోయిస్టులను దాదాపుగా నిర్మూలించామని.. అందువల్లే ఇది సాధ్యమైందని వివరించారు. చాలా మంది మాజీ తీవ్రవాదులు జనజీవన స్రవంతిలో కలిసి.. రాజ్యాంగంపై నమ్మకంతో అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు.దసరా నవరాత్రులు ప్రారంభ వేళ.. జీఎస్టీ ధరలను భారీగా తగ్గించామన్నారు. ఇదంతా భవిష్యత్తు తరం కోసం సంస్కరణలలో భాగంగా వీటిని చేపట్టామన్నారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలోని పౌరులకు రూ. వేల కోట్లు ఆదా చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. అంతే కాకుండా ఈ నిర్ణయం జీవితాన్ని సులభతరం చేయడంతోపాటు ఆర్థిక వృద్ధిని పెంచుతుందన్నారు.

ఒక భారత్, ఉత్తమ భారత్ స్ఫూర్తిని నిలబెట్టడం కోసం స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి చేశారు. అన్ని భాషల పట్ల గౌరవం పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన సైతం కల్పించుకోవాలని కోరారు.చమురు వినియోగాన్ని దాదాపు 10 శాతం తగ్గించాలని.. మెరుగైన ఆరోగ్యం కోసం యోగా చేయాలని ప్రజలకు ఆయన సూచించారు. ఇక దీపావళికి సరికొత్త అర్థాన్ని ప్రధాని మోదీ తెలిపారు. ఒక దీపం మరో దీపం వెలిగించినప్పుడు.. కాంతి మరింత బలంగా పెరుగుతుందన్నారు. ఈ దీపావళి పండగ సందర్భంగా సమాజంలో సామరస్యం, సహకారంతోపాటు సానుకూలతను విస్తరింప చేయాలని ప్రజలను ప్రధాని మోదీ కోరారు.

# కారు బీభత్సం.. రెండేళ్ల చిన్నారి మృతి

రెండు సంవత్సరాల కొడుకు జోయల్‌ను తీసుకుని టాపాసుల కోసం ఖాజాగూడాకు బైక్‌పై వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అల్కపూర్ కాలనీ వద్దకు రాగానే వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఆ తాకిడికి బైక్‌పై ఉన్న ఇద్దరు కింద పడిపోగా.. చిన్నారిపై నుంచి కారు దూసుకెళ్లింది. ఈ క్రమంలో తీవ్ర రక్తస్రావం కావడంతో ఆసుపత్రికి తరలించే క్రమంలోనే బాలుడు మృతి చెందాడు. దీంతో నవీన్ కుమార్ ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మితిమీరిన వేగం మరో బాలుడిని పొట్టన బెట్టుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీపావళి రోజు తమ గారాల పట్టి తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడంటూ తల్లి గుండెలు బాదుకుంటూ విలపించడం అక్కడి వారిని తీవ్రంగా కలిచి వేసింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కారు నడుపుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ప్రవీణ్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీ కాల్వఒడ్డు ఆభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు అక్టోబర్ 21 చిలుకూరు మండల రిపోర్టర్** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో ఈ రోజు మంగళవారం,అక్టోబర్ నెల 21 వ తేదీ, ఆశ్వీయుజ మాసం చివరి రోజు, సందర్బంగా మంగళవారం నాడు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. అన్నదానం చేయించిన దాతలు దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో , ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు.. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్, కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు.ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు,బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు అమరవీరుల స్మారక దినం ఘనంగా నిర్వహణ

## – జిల్లా పోలీస్ కార్యాలయ కవాతు మైదానంలో స్మృతి పరేడ్, ర్యాలీ, నివాళులు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: –** పోలీసు అమరవీరుల స్మారక దినాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పోలీస్ ప్రధాన కార్యాలయం సమీపంలోని కవాతు మైదానంలో ఘనంగా స్మృతి పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోగులాంబ జోన్ 7 డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిఐజి ఎల్.ఎస్. చౌహన్, ఐపీఎస్ హాజరయ్యారు. జిల్లా ఎస్.పి డి. జానకి, ఐపీఎస్ నేతృత్వంలో ఈ వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

దేశంలో గత సంవత్సరం కాలంలో విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన 191 మంది పోలీసు అమరవీరుల పేర్లను జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ గౌరవంగా చదివి వినిపించారు అనంతరం స్మృతి పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, " మంగళవారం మనం దేశానికి సేవ చేస్తూ ప్రాణత్యాగం చేసిన నిజమైన వీరులను స్మరించుకుంటున్నాం. వారి త్యాగం ఎప్పటికీ మరచిపోలేనిది. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది" అని అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఐజి శ్రీ ఎల్.ఎస్. చౌహన్ గారు మాట్లాడుతూ, "పోలీసు శాఖలో సేవ చేస్తూ ప్రాణాలు కోల్పోయిన అమరవీరులు దేశానికి అందించిన అత్యున్నత సేవలకు చిహ్నం. వారి త్యాగం వల్లనే సమాజం శాంతియుతంగా సాగుతోంది. ఈ రోజే కాదు, ప్రతిదినం వారి సేవలను గుర్తుచేసుకుంటూ మనం మరింత నిబద్ధతతో విధులు నిర్వహించాలి" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారి గౌరవార్థం ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారిని కలిసిన డిఐజి , ఎస్పీ వారికి ధైర్యం చెప్పారు.తదుపరి భాగంగా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనమైన ర్యాలీ నిర్వహించబడింది. డిఐజి గారు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ఓల్డ్ బస్టాండ్ క్లాక్ టవర్ చౌరస్తా, రామ్ మందిర్ చౌరస్తా, గ్రంథాలయం మీదుగా పరదేశి నాయుడు సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది. పరదేశి నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అక్కడ రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించారు. అనంతరం "అమరవీరులు అమర రహే", "జై జవాన్ %–% జై పోలీస్" వంటి నినాదాలతో ర్యాలీ ముగిసింది.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, ఎ.ఆర్. అదనపు ఎస్పీ సురేష్ కుమార్, జైల్ సూపరింటెండెంట్ వెంకటేశం, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనిత, ఎ.ఓ. రుక్మిణి భాయి, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు సీనియర్ సిటిజన్ ఫోరమ్ సభ్యులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం ద్వారా అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ, భవిష్యత్ తరాలకు దేశ సేవ విలువను వివరించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరినీ భావోద్వేగపరిచింది.

# నాగర్ కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం...

## ముఖ్యఅతిథిగా వచ్చిన జిల్లా కలెక్టర్ సంతోష్. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్..





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా: –** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా టౌన్ లో కలెక్టర్ సంతోష్ తో కలిసి ర్యాలీ నిర్వహించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్ అమరవీరుల కుటుంబాలకు జిల్లా ఎస్పీ గుర్తుగా మెమెంటోస్ కూడా అందజేయడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు పోలీసు అమరవీరుల దినోత్సవం జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రంగనాథ్.కలెక్టర్ సంతోష్. తో కలిసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. దేశంలో అమరవీరులైన 191 అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు , నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ , అచ్చంపేట డిఎస్పి శ్రీనివాస్ , కల్వకుర్తి డిఎస్పి వెంకటేశ్వర రెడ్డి తో పాటు జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొనడం జరిగింది అలాగే జిల్లాలో ఉన్న అమరవీరుల కుటుంబాలు అందరూ పాల్గొని ఈ యొక్క పోలీస్ అమరవీరుల దినోత్సవం విజయవంతం చేయడం జరిగింది.

# గ్రూప్ 2 ద్వారా సచివాలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించిన..... గలినేని ఉమా

## అభినందించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ.. ఇంతకు ముందు కానిస్టేబుల్ గా విధులు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి షాద్నగర్ :–** ఉమా విజయం పట్ల పోలీసుల ప్రశంసలు.చదువుకు తగ్గ ఉద్యోగంతో కానిస్టేబుల్ గా అవకాశాన్ని అందుకుంది.. ఒకవైపు ఇక్కడ సిన్సియర్ గా పనిచేస్తునే మరోవైపు గ్రూప్ 2 వైపు అడుగులు వేసింది. మొత్తానికి గ్రూప్ 2 ద్వారా అనుకున్నద లక్ష్యాన్ని సాధించి సచివాలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో ఉద్యోగాన్ని సాధించింది. కేశంపేట పోలీస్ స్టేషన్లో పనిచేసే కానిస్టేబుల్ ఉమా ఘనత ఇది. ఒక పరిశ్రమలో పనిచేసే యాదయ్య కూతురైన ఈ అమ్మాయి ఎమ్మెస్సి వరకు చదివి 2018 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఉ ద్యోగాన్ని సంపాదించింది. తాజాగా మరో కొత్త విజయంతో అందరినీ ఆశ్చర్యపరిచింది.చదువుల తల్లి కృషి అద్భుతం.ప్రశంసించిన ఏసిపి లక్ష్మీనారాయణ.ఆర్థిక పరిస్థితులను అధిగమించి చదువుల వైపు అడుగులు వేయడమే కాకుండా ఒక్కో మెట్టు ముందుకు సాగుతూ కానిస్టేబుల్ ఉమా సాధిస్తున్న విజయాలు నేటి తరానికి ఆదర్శమని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. తమ డిపార్ట్మెంట్లో పని చేస్తూ ప్రస్తుతం ఏకంగా సచివాలయానికి ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం చేసేందుకు వెళుతున్న ఉమను ఆయన అభినందించారు. మంగళవారం శాలువాతో సత్కరించి ప్రశంసల వర్షం కురిపించారు. పోలీసు కానిస్టేబుల్ గా చక్కగా పనిచేసి పేరు తెచ్చుకున్న ఉమ తాను ప్రస్తుతం చేపడుతున్న ఉద్యోగం లోను గొప్ప పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా భవిష్యత్తులో గ్రూప్ వన్ వంటివి రాసి ఉన్నత అధికారిగా గుర్తింపు పొందాలని అన్నారు. సిఐ నరహరితో పాటు ఇతర పోలీసు అధికారులు ఆమెను అభినందించారు.

# పంచాయతీ కార్యదర్శి దిష్టిబొమ్మ దహనం

కోనరావుపేట, అక్టోబరు 21 : కోనరావుపేట మండ లం నాగారం గ్రామంలో దీపావళి పండుగ రోజున కాషాయ జెండా తొలగించడంపై తీవ్ర చర్చనీయాంశంగా మారింది. నాగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అప్సాన ఆదేశాల మేరకు గ్రామం లోని పొట్టిగుట్టపై ఆర్ఎస్ ఎస్ వలంటీర్లు ఏర్పాటు చేసిన కాషాయ జెండాను అనుమతి లేకుండా తొలగించారంటూ గ్రామస్థులు, స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, ఆర్ఎస్ఎస్ నాయ కులు మాట్లాడుతూ హిందుత్వ భావోద్వేగాలకు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా భావించే కాషాయ జెండాను పవిత్రమైన దీపావళి పండుగ రోజున తొలగించడం జాతీ య సాంస్కృతిక సంప్రదాయాలను అవమానించడమేనని అన్నారు. తాము ఎలాంటి అనుమతులు లేకుండా జెండాను ఏర్పా టు చేయలేదని, దీనిని తొలగించడం భావోద్వేగాలను రెచ్చగొట్టడమే నని ఆరోపించారు. అనంతరం ఈ విషయమై తహసీల్దార్ వరలక్ష్మికి ఫిర్యాదు చేశారు.



అనంతరం తొలగించిన పొట్టిగుట్టపై కాషాయ జెండాను తిరిగి ఎగురవేశారు.

# పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనిది

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న... రాచకొండ సిపి





**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి రాచకొండ: –** మంగళవారం అక్టోబర్ 21 పోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అంబర్ పేట కార్ హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర వాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చినారు. రక్తదాన శిబిరం ఏర్పాటుఅంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ క్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్, ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ –1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ –2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపి లు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా దీపావళి వేడుకలు....

వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకల్లో, నిర్వాహకుడు పీ.వెంకటయ్య



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –** కల్వకుర్తి పట్టణంలో డీడబ్ల్యూ ఓ మరియు ప్రజల భాగస్వామ్య సంస్థ (పీ బీ ఎస్)
ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు పి.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో–ఆర్డినేటర్ బీ.పద్మ ,వృద్ధులు వివిధ రకాల సురబాణాలు, ఇతర టపాసులు పేల్చారు.

ధ్వని కాలుష్యం లేని సురబాణాలను, ఇతర టపాసులను కాల్చి వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు.

అంతకు ముందు దీపావళిని పురస్కరించుకొని వృద్ధులకు దుప్పట్లు, పండ్ల ను నిర్వాహకులు పీ.వెంకటయ్య, వృద్ధాశ్రమ కో–ఆర్డినేటర్ బీ. పద్మ లు అందజేశారు. కార్యక్రమంలో వృద్ధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణ పరిధిలో పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనము కూల్చివేస్తున్న పనిని పరిశీలిస్తున్న...పుర కమిషనర్ మాము షేక్.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి: –** కల్వకుర్తి పట్టణ పరిధిలో శివాజీ చౌరస్తా నందు ఉన్న పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనము కూల్చివేసి, అక్కడ నూతనముగా మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయుటకు ప్రత్తిపాదనలు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున పాత మైనర్ ఇరిగేషన్ కార్యాలయ భవనమును కూల్చివేయడం జరుగుతుందని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, చిలుకూరు. అక్టోబర్ 21 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజక వర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామం కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం,అక్టోబర్ నెల 21 వ తేదీ, ఆశ్వీయుజ మాసం చివరి రోజు, అమావాస్య తిథి, చిత్త నక్షత్రం, దీపావళి పర్వదినోత్సవ శుభ సందర్భంగా మంగళవారం రావడం , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, మరియు కమిటీ సభ్యులు కలసి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయం కమిటీ వారిచే అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ఈ కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. అన్నదాతలు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 12 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 500 వందల పై చిలుకు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ చైర్మన్ కు, సభ్యులు కు స్వామి వారి ఆశీస్సులు తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఈ కార్యక్రమం లో ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ మిర్యాలగూడ టౌన్.** పట్టణంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో.పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, పోలీస్ వారి సేవలను అభినందిస్తు, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, జిల్లా ఎమ్మార్పీఎస్. మహిళా సంఘం అధ్యక్షురాలు చిత్రం ఉమా ఆధ్వర్యంలో పోలీసులను శాలువాతో సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సీఐ నాగభూషణం. ఎస్సై సైదిరెడ్డి . ఎస్సై ఆమ్రిన్ ఏఎస్ఐ. కుంచం శ్రీనివాస్, నరసింహ, పోలీసులను శాలువాతో సత్కరించారు.

# సమాజ సంరక్షకులు పోలీసులు.ప్రపంచమంతా నిద్రపోయినా మేల్కొని ఉండే ఒకే ఒక్కడు పోలీస్.

ప్రపంచమంతా నిద్రలో ఉంటే వీరు శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తుంటారు.
ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ పబ్బాల్ని కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి, మరణించిన పోలీసు అమరవీరులు ఎందరో.
ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపిం చడం మనందరి బాధ్యత.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అక్టోబర్ 21 ( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో )**పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న వారికి విధి,నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడవే పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడంలోని ప్రధాన ఉద్దేశం.

అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల దినం. గతంలో ప్రపంచాన్ని అంతా అతలాకుతలం చేసిన కరోనా గత్తర కాలంలో పోలీసుల సేవలు మరువలేం. మన కాళ్లు బయటకు రాకుండా నిత్యం శ్రమిస్తూ అనేక మంది ఆ మహమ్మారి కరోనా కాటుకు బలైనారు. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.

అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుం టారు. ప్రతి ఒక్కరూ ప్రతీ అవసరానికీ సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు.

శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. నిద్రాహారాలు మాని డ్యూటీలు చేసే పోలీసులంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే.

సమయపాలన లేని విధులు, పై అధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు, ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అనేక సమస్యలు, ఒత్తిడులు ఎన్ని ఎదురైనా సమాజమనే కుటుంబాన్ని రక్షించడానికి నిరంతరం సూర్యునిలా కృషి చేస్తున్న పోలీసులకు



కృతజ్ఞతలు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత.

## యాదవులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలి

సిరిసిల్ల టౌన్, అక్టోబరు 21 యాదవులు ఐక్యతతో హక్కులను సాధించుకోవాలని యాదవ సంఘం మహాసభ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సాగని కొమురయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని యాదవులను ఏకం చేయడం కోసం సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన యాదవ సంఘం సమావేశంలో యాదవులు ఆదివారం రోజు న మాంసం, మద్యం తీసుకోకూడదని ఏకగ్రీవ తీర్మానం చేసి సభ్యుల ప్రతిజ్ఞ చేశామన్నారు. ఈ అంశంను ఉమ్మడి జిల్లాలో ముందుకు తీసుకుపోతామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాజకీయ చైతన్యం కలి గించడం కోసం నాలుగు జిల్లాల్లోని యాదవులందరికి సంఘం పక్షాన ఈనెల 24న కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఒక్కరోజు శిక్షణలు ఉంటాయని యాదవ సోద రులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యాదవులు రాజకీయం గా వెనకబడి ఉన్నారని ఐక్యతతో హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ సమావే శంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుపతియాదవ్, నాయకులు రవీందర్యాదవ్, కొమరయ్యయా దవ్, కుమార్యాదవ్ పాల్గొన్నారు.

# మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్ లో నివాళులు అర్పించిన ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి








**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి తెలంగాణ ఇంచార్జ్ శేఖర్: –** మంగళవారం అక్టోబర్ 21 హైదరాబాద్ లోని గోషామహల్ లోపోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా వామపక్ష తీవ్రవాద భావజాల ఉద్యమాల్లో ఉన్న అజ్ఞాత నాయకులు జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే తప్ప, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల భద్రత, శాంతిని పరిరక్షిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆకాంక్షించారు.

"పోలీసు అమరవీరుల సంస్మరణ దినం" సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖ గోషామహల్‌లో నిర్వహించిన పోలీస్ ఫ్లాగ్ డే పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరిస్తూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాల సభ్యులను పరామర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీసులు దేశానికి ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఇటీవలి కాలంలో కొందరు కీలక మావోయిస్టు నాయకులు లొంగిపోయిన అంశాన్ని ప్రస్తావిస్తూ మిగిలిన మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు."పోలీస్ అంటే సమాజానికి ఒక నమ్మకం, భరోసా. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టాల్సి వచ్చినా వెనుకడుగు వేయరు. నెత్తురు చిందుతున్నా మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యం. పోలీసు ఉద్యోగం కత్తి మీద సాము వంటిదే. పోలీసులకు ప్రతి క్షణం పరీక్షే, ప్రతి దినం పోరాటమే. ఒకవైపు నేరాల అదుపు, మరోవైపు నేరాల విచారణ, ట్రాఫిక్ నియంత్రణ, పగటి గస్తీ, రాత్రి గస్తీ, బందోబస్తు, వీఐపీల రక్షణ.. ఇలా సవాలక్ష బాధ్యతలతో విరామం లేకుండా పని చేస్తూ మనమందరం ప్రశాంతంగా జీవించేందుకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు.మన ప్రాణానికి వారి ప్రాణాలను అడ్డుపెట్టే పోలీసుల రుణం ఏమిచ్చినా తీరదు. సమాజ శ్రేయస్సే ఊపిరిగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. మా ప్రభుత్వం పోలీసుల సంక్షేమం కోసం అనేక చర్యలను చేపట్టింది. అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 16 వేల మంది కానిస్టేబుల్స్, ఎస్‌ఐలను రిక్రూట్ చేశాము .సంఘ విద్రోహ శక్తులు, తీవ్రవాదులు, ఉగ్రవాదుల దాడుల్లో వీరమరణం పొందిన లేదా గాయపడి, అంగవైకల్యం పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అత్యధిక నష్టపరిహారం అందించాము .విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ళల్లో ఉచిత విద్య, వైద్యం, బస్ పాస్ సౌకర్యం తదితర పథకాలను అందజేస్తున్నాం. మెడికల్ సీట్లలోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం. తీవ్రవాదుల, ఉగ్రవాదుల హింసలో చనిపోయిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియాను కానిస్టేబుల్ నుంచి ఏఎస్‌ఐల వరకు కోటి రూపాయలను, ఎస్సై సీఐలకు కోటి 25 లక్షల రూపాయలను, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీలకు కోటి 50 లక్షల రూపాయలను, ఎస్పీలకు ఇతర ఐపీఎస్ అధికారులకు 2 కోట్ల%ష్ట్రష్ట్ర% రూపాయలకు పెంచుతూ మా ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ఈ సంవత్సరం దేశ వ్యాప్తంగా 191 మంది పోలీసు సిబ్బంది, తెలంగాణలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించారు. 3 రోజుల కింద నిజామాబాద్ లో సీసీఎస్లో కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారు. భర్త ప్రమోద్‌ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. 1%జ% కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ వేతనంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నాం. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి 16 లక్షల ఎక్స్ గ్రేషియా, పోలీస్ సంక్షేమం నుండి 8 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించింది. అలాగే, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందింది. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనం. తెలంగాణ పోలీసు అకాడమీ, జైళ్ల శాఖ, ఎస్‌ఐబీ, ఏసీబీ, సీఐడీ, విజిలెన్స్, ఆర్మ్‌డ్ రిజర్వ్, సీసీఎస్, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు మహిళా ఐపీఎస్‌ల సారథ్యం వహించడం మా ప్రభుత్వానికి గర్వకారణం. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఈ కీలక పోలీసు కమిషనరేట్లలో జోన్ డీసీపీలుగా ఏడుగురు మహిళా అధికారులే. ఆ బాధ్యతతోనే పోలీసు సిబ్బంది పిల్లలకు ప్రత్యేక విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తామని హామీ. ఇచ్చాం. అందులో భాగంగా పోలీసుల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించాం. పోలీస్ శాఖ ఇదే పనితీరును కొనసాగిస్తూ దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలు పాటించడం పోలీసింగ్ కు మూల స్థంభాలు. ఇవే సమాజాన్ని పోలీసులకు దగ్గరికి చేయడంతోపాటు పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందిస్తాయి. సమాజానికి దగ్గరగా ఉండే పోలీసింగ్ మోడల్‌ను అనుసరించాలి.." అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి , ఆయా విభాగాలకు చెందిన ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు సురక్ష రూపొందించిన "అమరులువారు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంమే ప్రభుత్వ సంకల్పం.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.



**క్రైమ్ కౌంటర్ న్యూస్ హుజూర్నగర్, అక్టోబర్ 21( తోళ్ల గురునాథం జిల్లా బ్యూరో** )యువతుకు ఉద్యోగం, ఉపాధి, అవకాశాలు కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తుందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ పట్టణంలో ఈనెల 25న నిర్వహించే జాబు మేళ్ల ఏర్పాట్లను మంగళవారం ఆయన పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ఇటీవల గ్రూప్ 1, గ్రూప్ 2 ఉద్యోగాల నియామక పత్రాలు అభ్యర్థులకు అందజేసిందని ఇప్పటికే సుమారుగా 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమించిందని అలాగే ప్రైవేటు రంగాల్లో కూడా భారీ సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని మంత్రి తెలిపారు. సమాజంలో నిరుద్యోగ సమస్య అతిపెద్ద సవాలుగా మారిందని తల్లిదండ్రుల కూడబెట్టిన ఆస్తులను అమ్మి తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని పెద్ద చదువులు చదివిపించిన అనుకున్న రీతిలో వారికి ఉద్యోగాలు రావడం లేదని నాకు కూడా బాధ కలిగిందని అందుకే పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డీట్ (డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సైజ్ ఆఫ్ తెలంగాణ) సింగరేణి కాలరీస్ వారి సహకారంతో హుజూర్నగర్ లో ఈనెల 25న దేశంలోనే భారీ జాబ్ మేళాను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే 205 కంపెనీలు,9500 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పరిశ్రమలు జాబ్ మేళాకు హాజరవ్వాలని వ్యక్తిగత ఆసక్తితో వారిని ఆహ్వానిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు కు సౌకర్యార్థం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్, సాయంత్రం టిఫిన్ ఏర్పాటు చేస్తున్నామని అలాగే వారికి పార్కింగ్ సమస్య లేకుండా చూస్తున్నామని అన్నారు. వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద, కంపెనీ స్టాల్స్ వద్ద, భోజనశాల వద్ద, స్థానిక నాయకులతో కమిటీ వేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయాలని మంత్రి తెలిపారు. జాబు మేళ్లను విజయవంతం చేయుటకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేపర్ ప్రకటనలు, పాంప్లెట్లు, బస్సులకు వాల్ పోస్టర్లు, అతికించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నామని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇక నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున నిర్వాహకులు పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టి ఇంకా ఎక్కువ కంపెనీలను ఆహ్వానించి ఈ జాబు మేళ్లను భారీ స్థాయిలో విజయ వంతంగా చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్వినందులాల్ పవర్, జిల్లా ఎస్పీ నరసింహ, డీట్ ప్రతినిధి వంశీ, జాబ్ మేళా కోఆర్డినేటర్ చంద్ర్, హుజూర్నగర్, కోదాడ ఆర్డీవోలు శ్రీనివాసులు, సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యాదవుల గంగాదేవి గుడి నిర్మాణానికి 50వేల విరాళం- దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి



**నల్గొండ అక్టోబర్ 21 క్రైమ్ కౌంటర్ న్యూస్**రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన దేవిరెడ్డి సావిత్రమ్మ కుమారుడు దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి అమెరికాలో స్థిరపడి గ్రామంలో ప్రతి సంవత్సరం తన వంతు ఆర్థిక విరాళాలు చేస్తూ సోమవారం మునిపంపుల యాదవుల కులదైవమైన గంగాదేవి గుడి నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవుల గంగాదేవి గుడి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి' యాక్షన్ ప్లాన్‌కు కసరత్తు

గ్రామీణ ప్రాంతాల్లో కూలీల వలసలను నివారించే దిశగా కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. 2006 సంవత్సరం నుంచి ఈ పథకం నిరాటంకంగా కొనసాగుతూనే ఉంది. ఉపాధిహామీ పథకంలో పారదర్శకత కోసం సాంకేతిక వనరులను కూడా ఉపయోగిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2026-27 సంవత్సరానికి ఉపాధిహామీలో కూలీలకు పనులు కల్పించడానికి యాక్షన్ ప్లాన్ రూపకల్పనకు కసరత్తు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 గ్రామపంచాయతీల పరిధిలో 97878 జాబ్ కార్డులు ఉండగా 1.99 లక్షల మంది కూలీలు ఉన్నారు. యక్టివ్ లేబర్ కార్డులు 61 వేలు ఉండగా 93 వేలమంది యాక్టివ్ కూలీలుగా ఉన్నారు.స్థానిక అవసరాలపై దృష్టి..జిల్లాలోని 260 గ్రామపంచాయతీలో గ్రామీణ అభివృద్ధి శాఖ 58 రకాల పనులను చేపట్టడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వచ్చే ఏడాది మార్చుతో ముగిసిపోతున్న నేపథ్యంలో జిల్లాలోని గ్రామాల్లో స్థానిక అవసరాల మేరకు గ్రామసభల ద్వారా 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీలో భవన నిర్మాణాలు, అంగన్‌వాడీ భవనాలు, సీసీ రోడ్లు, పాఠశాలల్లో టాయిలెట్లు, ప్రహరీలు, కిచెన్‌షెడ్లు వంటి పనులను గుర్తిస్తున్నారు. మట్టి పనులను తగ్గించి ఇతర పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో కూలీలకు వంద రోజుల పని కల్పించాల్సిన లక్ష్యంగా గ్రామసభల్లో పనులు, బడ్జెట్ వివరాలపై తీర్మానాలు చేసి ఉపాధిహామీ వెబ్‌సైట్‌లో పొందుపరిచి కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకుంటారు. ఇందుకోసం గ్రామ సభల నిర్వహిస్తున్నారు. ఈసారి ఇందిరమ్మ ఇళ్లకు లింకు..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఉపాధి పథకాన్ని ఈసారి అనుసంధానం చేయనుంది. ఇందుకోసం ప్రభుత్వం గ్రామీణాభివృ ద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు ఉత్తర్వులు జారీ చేసింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 7918ఇళ్లు మంజూరుకాగా, 5332ఇళ్ల పనులు నడుస్తున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల మంజూ రులో జాబ్‌కార్డులు ఉన్నవారికి, లేనివారు కూడా దరఖాస్తు చేసుకుంటే ఆమోదం పొందేలా చర్యలు తీసుకున్నారు. దీని ద్వారా ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఉపాధిహామీ ద్వారా రూ.27వేలు, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా రూ.12 వేలు అందుతాయి.

Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.Published by Banka Indira. at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com